క్లుప్తంగా

బాధిత కుటుంబానికి ఇల్లు కట్టించిన స్నేహహస్తాలు



అచ్చంపేట : పెదపాలెంలో రెండు నెలల క్రితం దంతాల నాగరాజు ఇల్లు అగ్నిప్రమాదంలో ఆహుతయింది. దీంతో నిరాశ్రయుడయ్యాడు. స్నేహ హస్తాలు స్వచ్ఛంద సేవా సంస్థ ప్రతినిధులు మేమున్నామంటూ ముందుకొచ్చారు. ఇంటిని నిర్మించి కుటుంబ సభ్యులకు అప్పగించారు. ఈమేరకు సోమవారం జరిగిన గృహ ప్రవేశ కార్యక్రమంలో స్నేహహస్తాల ప్రతినిధి బృందం పాల్గొంది. స్నేహ హస్తాలు ప్రతినిధులైన ప్రవాసాంధ్రులు కూరపాటి శివరామ్, కొబ్బరి నవీన్, పచ్చ అనిల్, సంస్థ గౌరవ సలహాదారు తుమ్మా శార్రెడ్డి, సంస్థ సమన్వయకర్త తాయి కరీముల్లాబాబు తదితరులు పాల్గొన్నారు.

రెడ్డిగూడెంలో ఎన్నికల ప్రచారం



రాజుపాలెం : రెడ్డిగూడెంలో మండల స్థాయి వైఎస్సార్ సీపీ నాయకులు ఎన్నికల ప్రచారం నిర్వహించారు. మండల కన్వీనర్ వేపూరి శ్రీనివాసరావు స్థానిక నాయకులతో కలసి ఇంటింటా ప్రచారం నిర్వహించారు. జగన్ మోహన్ రెడ్డి ప్రభుత్వం అందించిన సంక్షేమం, అభివృద్ధిని వివరించారు. రానున్న ఎన్నికల్లో సత్తెనపల్లి నియోజకవర్గం ఎమ్మెల్యే అభ్యర్థిగా అంబటి రాంబాబు, నరసరావుపేట ఎంపీ అభ్యర్థిగా అనీల్‌కుమార్ యాదవ్‌కు ఓటేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఆయన వెంట జిల్లా సోషల్ మీడియా కో కన్వీనర్ జానీ, మార్కెట్ యార్డు డైరెక్టర్ ఎస్‌కె భాషా, మైనార్టీ కన్వీనర్ సుభాని, సచివాలయ కన్వీనర్‌లు, వాలంటీర్లు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా మాసశివరాత్రి వేడుకలు



నకరికల్లు: మాసశివ రాత్రి వేడుకలు మండలంలోని నర్సింగపాడులోని శ్రీ అన్నపూర్ణా సమేత కాశీ విశ్వేశ్వర స్వామి ఆలయం, మరకతలింగ చంద్రమౌళీశ్వరస్వామి ఆలయంలో సోమవారం ఘనంగా నిర్వహించారు. అర్చకులు కొమ్మువరపు పవన్‌కుమార్ శర్మ, పమిడిమర్రు శ్రీనివాసరావుల ఆధ్వర్యంలో విశేషపూజలు చేశారు. మరకతలింగేశ్వరస్వామి ఆలయంలో అమ్మవారికి లక్షమల్లెలతో విశేషంగా అలంకరించారు. కాశీవిశ్వేశ్వరస్వామి ఆలయంలో గురుపూజతో మాసశివ రాత్రి వేడుకలు ప్రారంభమయ్యాయి.

పార్టీ కార్యాలయం ప్రారంభం



సత్తెనపల్లి: పట్టణంలోని 20వ వార్డులో పోలేరమ్మ గుడి దగ్గర సోమవారం వైఎస్సార్ సీపీ తాత్కాలిక పార్టీ కార్యాలయాన్ని 20వ వార్డు కౌన్సిలర్ కూకట్ల లక్ష్మి ప్రారంభించారు. ఈ సందర్భంగా కౌన్సిలర్ లక్ష్మి మాట్లాడుతూ ఈనెల 13న జరిగే సార్వత్రిక ఎన్నికల్లో సత్తెనపల్లి ఎమ్మెల్యే అభ్యర్థి అంబటి రాంబాబు నరసరావుపేట ఎంపీ అభ్యర్థి పి.అనిల్ కుమార్ యాదవ్‌కు ఫ్యాన్ గుర్తుపై ఓటేసి గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ నాయకులు ధూళిపాళ్ల మెహర్, తోటా సదాశివరావు, దాసరి తిరుపతిరావు, పెరు మాళ్ళ సీతారామయ్య, గృహ సారధులు పాల్గొన్నారు.

మేము సైతం

ఎమ్మెల్యే, ఎంపీ అభ్యర్థులకు మద్దతుగా ప్రచారంలో పార్టీ శ్రేణులు



నకరికల్లు : వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్యే, ఎంపీ అభ్యర్థులకు మద్దతుగా పార్టీ నాయకులు, కార్యకర్తలు ఇంటింటి ప్రచారం చేపడుతున్నారు. ఎమ్మెల్యే అభ్యర్థి మంత్రి అంబటి రాంబాబు, ఎంపీ అభ్యర్థి పి.అనిల్‌కుమార్‌యాదవ్‌లను గెలిపించాలంటూ మండలంలోని పలు గ్రామాల్లో సోమవారం ముమ్మర ప్రచారం చేపట్టారు. కార్యక్రమంలో ఆయాగ్రామాల సర్పంచ్‌లు, ఎంపీటీసీ సభ్యులు, వార్డు సభ్యులు, సచివాలయం కన్వీనర్‌లు, అనుబంధ సంఘాల అధ్యక్షులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

రెండోసారి ఆశీర్వదించండి

- ఎమ్మెల్యే నంబూరు శంకరరావు ఎన్నికల ప్రచారం
- 75 త్యాళ్లూరులో ప్రచారానికి అపూర్వ ఆదరణ



ప్రచార వాహనానికి దిష్టి తీస్తున్న స్థానిక మహిళలు



75 త్యాళ్లూరులో ప్రజలకు అభివాదం చేస్తున్న ఎమ్మెల్యే నంబూరు శంకరరావు

పెదకూరపాడు : ఐదేళ్ల కాలంలో ఎమ్మెల్యేగా సీఎం జగన్ మోహన్ రెడ్డి సహకారంతో నియోజకవర్గాన్ని సంక్షేమాభివృద్ధి బాట పట్టించాను. నా పనితీరు ఆధారంగా ఈ ఎన్నికల్లో భారీ ఆధిక్యతతో నన్ను అసెంబ్లీకి పంపించండి అంటూ పెదకూరపాడు ఎమ్మెల్యే, నియోజకవర్గ వైఎస్సార్ సీపీ అసెంబ్లీ అభ్యర్థి నంబూరు శంకరరావు ప్రజలను కోరారు. సోమవారం రాత్రి 7755 త్యాళ్లూరులో ఎమ్మెల్యే నంబూరు ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈసందర్భంగా యువత, వృద్ధులు, మహిళలు వేలాదిగా తరలి వచ్చి హారతులు పట్టారు.

ప్రచార రథం ముందు దిష్టతీసి హారతులిచ్చారు. అనంతరం ప్రధాన వీధుల్లో నంబూరు ప్రచార రథం వెంట నడిచారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నంబూరు మాట్లాడుతూ గ్రామాల్లో మీకు జరిగిన సంక్షేమాన్ని , నేను చేసిన అభివృద్ధిని చూడండి, మంచి జరిగితేనే మాకు ఓటు వేయండంటూ ప్రజలను అభ్యర్థించారు.75 త్యాళ్లూరు గ్రామాభివృద్ధికి ఎంతోకృషి చేశానన్నారు. గతం కన్నా అత్యధిక మెజార్టీ అందించాలని కోరారు. కూటమి నేతల అసత్య ప్రచారం నమ్మవద్దని విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో పార్టీ శ్రేణులు, నాయకులు , కార్యకర్తలు పాల్గొన్నారు.

వైఎస్సార్ సీపీతోనే సంక్షేమాభివృద్ధి

ఎమ్మెల్యే నంబూరు శంకరరావు సతీమణి వసంతకుమారి



గ్రంధశిరిలో ప్రచారం చేస్తున్న వసంతకుమారి

అచ్చంపేట : వైఎస్సార్ సీపీతోనే సంక్షేమాభివృద్ధి సాధ్యమని పెదకూరపాడు ఎమ్మెల్యే నంబూరు శంకరరావు సతీమణి వసంతకుమారి అన్నారు. పొరపాటున చంద్రబాబుకు అప్పగిస్తే ఇప్పుడున్న పథకాలు రద్దు చేస్తారని, ఎవరు ముఖ్యమంత్రి కావాలో తేల్చుకోవాలని ప్రజలను వసంతకుమారి కోరారు. మండలంలోని గ్రంధశిరిలో ఆదివారం రాత్రి నంబూరు శంకరరావు విజయాన్ని కాంక్షిస్తూ ప్రచారం నిర్వహించారు. గ్రామస్తులు ఆమెకు బ్రహ్మరథం పలికారు. మహిళలు పెద్దఎత్తున ఎదురొచ్చి హారతులిచ్చారు. ఇంటింటికి తిరిగి సంక్షేమ లబ్ధిని వివరించారు. ఈనెల 13న జరిగే ఎన్నికలలో రెండు ఓట్లు ఫ్యాను గుర్తు ఉండే బటన్‌పై వేసి శంకరరావును ఎమ్మెల్యేగా, అనిల్‌కుమార్‌యాదవ్‌ను ఎంపీగా గెలిపించాలని అభ్యర్థించారు.. కార్యక్రమంలో గ్రామ పార్టీ నాయకులు, వివిధ గ్రామాల వైఎస్సార్ సీపీ కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

కళలు, కళాకారులను ప్రోత్సహించాలి



వేదాంతం రామలింగశాస్త్రి దంపతులను సత్కరిస్తున్న నిర్వాహకులు

అమరావతి : పాశ్చాత్యత పోకడలు విజృంభిస్తున్న తరుణంలో ప్రాచీన కళలు బతికి బట్టకట్టాలంటే కళాకారులను ప్రోత్సహించాల్సిన అవసరం ఉందని కూచిపూడి కళాకారులు, కేంద్ర సంగీతనాటక అకాడమి అవార్డు గ్రహీత వేదాంతం రామలింగశాస్త్రి అన్నారు. ఆదివారం రాత్రి స్థానిక శ్రీ అమరేశ్వర దేవస్థానంలో అమరేశ్వర కూచిపూడి ఆర్ట్స్ అకాడమి ప్రథమవార్షికోత్సవ సభలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రసంగించారు. శనగవరపు రామ్మోహనశర్మ అధ్యక్షత వహించారు. వేదాంతం రామలింగశాస్త్రి మాట్లాడుతూ పురాతన కాలం నుంచి కళలకు విశిష్టస్థానం ఉందన్నారు. తల్లి దండ్రులు విద్యార్థులకు చదువుతో పాటు కళల అభ్యాసం పట్ల అభిరుచిపెంచేలా చొరవ తీసుకోవాలన్నారు. అనంతరం వేదాంతం రామలింగశాస్త్రి దంపతులను శ్రీఅమరేశ్వర కూచిపూడి ఆర్ట్స్ అకాడమి నిర్వాహకులు మల్లిక్,నాగచైతన్యలు ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో ధాన్యకటక బుద్ధ విహార్ ట్రస్టు చైర్మన్ డాక్టర్ వావిలాల సుబ్బారావు, రాజమండ్రి లలిత కళానృత్యనికేతన్ నిర్వాహకులు డాక్టర్ అరవ అంజనేయులు, ముక్కామల నాగచైతన్య, అమరేశ్వరాలయ ఈవో వేమూరి గోపినాథశర్మ సహృదయ ఫౌండేషన్ నిర్వాహకులు పోతురాజు శ్రీనివాస్ పులిపాటివెంకట పవన్ కుమార్ , తదితరులు పాల్గొన్నారు.

అలరించిన నృత్య ప్రదర్శనలు

ఈ సందర్భంగా కూచిపూడి నాట్యంలో బంగారు పతక విజేత డాక్టర్ వేదాంతం వాగ్దేవిప్రసాద్ నాట్యప్రదర్శనతో పాటు అమరేశ్వర కూచిపూడి ఆర్ట్స్ అకాడమి చిన్నారుల నృత్యప్రదర్శన ఆహూతులను ఎంతగానో అలరించింది.

జగనన్న కోసం అంబటి సిద్ధం

- బుక్‌లెట్ ద్వారా ప్రజాభిప్రాయ సేకరణ
- లంకెలకూరపాడులో ఇంటింటి ప్రచారం ప్రారంభం



లంకెలకూరపాడులో ప్రజాభిప్రాయసేకరణ నమోదు చేస్తున్న మంత్రి అంబటి రాంబాబు

లంకెలకూరపాడు(ముప్పాళ్ళ): జగన్ కోసం సిద్ధం ఇంటింటి ప్రచారాన్ని రాష్ట్ర జలవనరులశాఖమంత్రి అంబటి రాంబాబు సోమవారం ప్రారంభించారు. మండలంలోని లంకెలకూరపాడు గ్రామంలో ఎన్నికల ప్రచారానికి హాజరైన మంత్రి అంబటి రాంబాబు స్వయంగా పాల్గొన్నారు. బుక్‌లెట్ లోని ఐదు ప్రశ్నలను చదివి ఆమె సమాధానాలకు టిక్ చేశారు. రశీదును గృహిణికి అందించారు. కుటుంబసభ్యుల అనుమతితో వారి ఇంటిపైన, ఫోన్‌స్టిక్కర్ ను అంటించారు. గుంటూరు మార్కెట్ కమిటీ చైర్మన్ నిమ్మకాయల రాజనారాయణ, వైఎస్సార్ సీపీ నాయకులు చిట్టా విజయభాస్కరరెడ్డి, సర్పంచ్ మోర్తాల వెంకటరమణారెడ్డి, వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ నక్కా శ్రీనివాసరావు, పార్టీ నాయకులు ఎమ్‌జెఎమ్‌రామలింగారెడ్డి, రెండెద్దుల వెంకటేశ్వరరెడ్డి, ప్రభాకరరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

కుంకలగుంటలో యాంకర్ శ్యామల ప్రచారం



కుంకలగుంటలో ప్రచారంలో పాల్గొన్న సినీనటి, టీవీ వ్యాఖ్యాత శ్యామల, డాక్టర్ గీతాహాసంతి, మంత్రి అంబటి రాంబాబు సతీమణి విజయలక్ష్మి, అంబటి సోదరి లక్ష్మి తదితరులు

కుంకలగుంటలో ముమ్మర ఎన్నికల ప్రచారం

నకరికల్లు: మండలంలో కుంకలగుంట గ్రామంలో వైఎస్సార్‌సీపి ఎన్నికల ప్రచారం అట్టహాసంగా నిర్వహించారు. సినీనటి, యాంకర్ శ్యామల,పల్నాడు జిల్లా మహిళా అధ్యక్షురాలు డాక్టర్ గీతాహాసంతి, మంత్రి అంబటి రాంబాబు సతీమణి అంబటి విజయలక్ష్మి, మంత్రి అంబటి సోదరి లక్ష్మి తదితరులు పాల్గొని ప్రచారం చేపట్టారు. గ్రామంలోని ఆలయంలో ప్రత్యేకపూజలు చేశారు. అనంతరం పర్యటించి ఫ్యాన్ గుర్తుకు రెండు ఓట్లు వేసి ఎమ్మెల్యేగా మంత్రి అంబటి రాంబాబును, ఎంపీగా పి.అనిల్‌కుమార్‌యాదవ్‌ను గెలిపించాలని ప్రజలను కోరారు. కార్యక్రమంలో ఏపీడీసీ డైరెక్టర్ వీరారెడ్డి, గ్రామనాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

చికిత్స పొందుతూ గుర్తు తెలియని వ్యక్తి మృతి

చిలకలూరిపేటటౌన్: ఆస్పత్రిలో చికిత్స పొందుతూ వ్యక్తి మృతి చెందాడు. రూరల్ పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం...మండలంలోని బొప్పూడి గ్రామంలో ఈనెల 4వ తేదీన ఓ వ్యక్తి ఫిట్స్‌వచ్చి నేలకు ఒరిగాడు. స్థానికులు గమనించి 108 వాహనం ద్వారా చిలకలూరిపేట ప్రభుత్వ హాస్పిటల్‌కు తరలించారు. చికిత్స పొందుతూ సోమవారం మృతి చెందాడు. అయితే మృతుని పేరు శివ అని మాత్రమే చెప్పాడని అతని పూర్తి వివరాలు తెలియరాలేదని, ఆచూకీ తెలిసిన వారు

ప్రశాంతంగా పోస్టల్ బ్యాలెట్ ఓటింగ్

సత్తెనపల్లి: పట్టణంలోని జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలో రెండో రోజు పోస్టల్ బ్యాలెట్ ఓటింగ్ ప్రక్రియ ప్రశాంతంగా జరిగిందని రిటర్నింగ్ అధికారి వి. మురళీకృష్ణ చెప్పారు. సోమవారం మొత్తం 602 మంది ఉద్యోగులు, ఉపాధ్యాయులు పోస్టల్ బ్యాలెట్ ఓటు హక్కును వినియోగించుకున్నారన్నారు. వీరిలో 308 మంది ఉద్యోగులు, ఉపాధ్యాయులు కాగా 294 మంది ఇతర జిల్లాలకు చెందిన వారు ఉన్నారని ఆర్వో మురళీకృష్ణ వివరించారు.

త్రైత సిద్ధాంత క్యాలెండర్ల ఆవిష్కరణ



రొంపిచర్ల: త్రైత సిద్ధాంత భక్తులు వైఎస్సార్ సీపీకి మద్దతుగా ఉండటం చాలా సంతోషంగా ఉందని ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి అన్నారు. మండలంలోని విప్పర్ల గ్రామంలో ఆయన త్రైత శకం 46, త్రైత సిద్ధాంత తెలుగు యుగాది క్యాలెండర్‌ను ఆవిష్కరించి మాట్లాడారు. తెలుగు నెలలు, తెలుగు నెలల విశిష్టత, త్రైత సిద్ధాంత భగవద్గీత శ్లోకాల సారాంశతో క్యాలెండర్‌ను పొందుపరిచారు. ఆంగ్ల తేదీలు, తెలుగు తిథులతో పొందుపరిచి తయారు చేసిన క్యాలెండర్‌ను అందరికీ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో త్రైత సిద్ధాంత ప్రభోధ సేవా సమితి సభ్యులు యద్దనపూడి వీరాంజనేయులు, రామాంజనేయులు, చిర్రా వెంకటరామిరెడ్డి, గంగయ్య, కోటేశ్వరమ్మ, సాంబ్రాజ్యం, పొట్లూరి పుల్లయ్య, స్వర్ణ నరేంద్రతో పాటు విప్పర్లలోని పలువురు నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

పోస్టల్ ఓటింగ్ ప్రశాంతం

నరసరావుపేట: సార్వత్రిక ఎన్నికల విధుల్లో పాల్గొనే ఉద్యోగుల కోసం ఎస్ఎస్ఎన్ కళాశాల ఫెసిలిటేట్ సెంటర్‌లో రెండోరోజు సోమవారం ఏర్పాటు చేసిన పోస్టల్ ఓటింగ్ ప్రక్రియ ప్రశాంతంగా ముగిసింది. ఓట్లు వేసేందుకు ఉదయం నుంచే ఉద్యోగులు బారులు తీరారు. మొత్తం జిల్లాలో 16,282 మంది ఉద్యోగులు, ఇతరులు పోస్టల్ ఓటును ఏడు నియోజకవర్గాల్లో ఏర్పాటు చేసిన ఏడు ఫెసిలిటేట్ సెంటర్లలో మూడురోజుల్లో వినియోగించుకోవాల్సి ఉంది. నరసరావుపేట నియోజకవర్గంలో మొత్తం 2859 మంది ఉద్యోగుల్లో మొదటిరోజు 1340 మంది తమ ఓటుహక్కును వినియోగించుకోగా, రెండోరోజు సోమవారం మిగతా ఓటర్లు తమ ఓటుహక్కును వినియోగించుకునేందుకు ఫెసిలిటేట్ సెంటర్‌కు తరలి వచ్చారు.

డాక్టర్ గోపిరెడ్డి ఆగ్రహం

ఉదయమే రిటైర్డు ఆర్మీ ఉద్యోగి మధిర సత్యనారాయణ రెడ్డిపై టీడీపీ అభ్యర్థి కుమారుడు చదలవాడ ఆదిత్య చేసిన దౌర్జన్యాన్ని వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. గేటు బయట సత్యనారాయణ ఉండగా అదే సమయంలో ఆదిత్య కార్ల కాన్వాయితో ప్రవేశద్వారం వరకు వచ్చాడు. దీనిపై సత్యనారాయణరెడ్డి అభ్యంతరం వ్యక్తం చేయటంతో ఆగ్రహం వ్యక్తం చేసిన వారు అతడిపై చేయి చేసుకొని బలవంతంగా తమ కార్లలో ఎక్కించుకొని అపహరించే ప్రయత్నం చేశారు. తాను రిటైర్డు మిలిటరీ వ్యక్తినని చెప్పటంతో వదిలిపెట్టారు. తనపై చేసిన దౌర్జన్యాన్ని వైఎస్సార్‌సీపీ నాయకులకు తెలియచేయటంతో వారు రొంపిచర్ల పర్యటనలో ఉన్న ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డికి సమాచారం అందించారు.

తలసీమియాపై అవగాహన ఉండాలి

గుంటూరు మెడికల్: భారతదేశంలో నాలుగు శాతం మంది జన్యుపరమైన కారణాలతో తలసీమియా వ్యాధి బారిన పడుతున్నారని సొసైటీ ఆఫ్ ఫీటల్ మెడిసిన్ సెక్రటరీ, గుంటూరు వేదాంత హాస్పిటల్ సీనియర్ గైనకాలజిస్ట్ డాక్టర్ మంచికంటి అనూరాధ చెప్పారు. స్థానిక మంగళగిరి రోడ్డులోని వేదాంత హాస్పిటల్‌లో సోమవారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. తల్లిదండ్రులు ఇరువురిలో తలసీమియా కేరియర్స్‌గా ఉంటే 25 శాతం పుట్టే పిల్లలు తలసీమియా వ్యాధితో పుడతారని చెప్పారు. ప్రతి ఏడాది పదివేల మంది చిన్నారులు మేజర్ తలసీమియాతో జన్మిస్తున్నారని, వీరికి సకాలంలో రక్తం ఎక్కించడానికి అందుబాటులో దొరక్క ఇబ్బందులు పడుతున్నట్లు వెల్లడించారు. ఫీటల్ మెడి సిన్ ద్వారా గర్భంలోనే తలసీమియా సోకుతుందా లేదా అనే విషయాన్ని గుర్తించి నివారించవచ్చు అన్నారు. మే 8న వరల్డ్ తలసీమియా డే నిర్వహిస్తున్నారని, ప్రతి ఒక్కరూ తలసీమియా వ్యాధిపై అవగాహన కలిగి ఉండాలన్నారు. ప్రతి గర్భిణికి స్క్రీనింగ్ పరీక్షలు నిర్వహించడం ద్వారా తలసీమియాను కట్టడి చేయవచ్చు అన్నారు. ఫీటల్ మెడిసిన్ సొసైటీ ఏపీ అధ్యక్షురాలు డాక్టర్ కె.వి.శ్రీదేవి సహకారంతో తలసీమియాపై అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని వెల్లడించారు.

వైఎస్సార్ సీపీలోకి వరుస కడుతున్న టీడీపీ, జనసేన కార్యకర్తలు

ఎమ్మెల్యే నంబూరు సమక్షంలో చేరిక



వైఎస్సార్ సీపీలో చేరిన నాయకులతో మంత్రి అంబటి రాంబాబు



నంబూరుకల్యాణ్ చక్రవర్తి సమక్షంలో వైఎస్సార్ సీపీలో చేరిన హుస్సేన్‌నగర్ టీడీపీ కార్యకర్తలు

సత్తెనపల్లి: రాజుపాలెం మండలం ఉప్పలపాడు గ్రామానికి చెందిన ఆలేటి మహేష్ ఇటీవల టీడీపీ సత్తెనపల్లి అసెంబ్లీ అభ్యర్థి కన్నా లక్ష్మీనారాయణ సమక్షంలో చేరాడు. కొద్దిరోజులు గడిచిన తర్వాత అక్కడ ఇమడలేక వైఎస్సార్ సీపీలో చేరేందుకు నిర్ణయించుకున్నాడు. సోమవారం పార్టీ కార్యాలయంలో రాష్ట్ర జల వనరుల శాఖ మంత్రి, రాంబాబు సమక్షంలో వైఎస్సార్ సీపీలో చేరారు.

టీడీపీ నుంచి వైఎస్సార్‌సీపీలోకి..

తమ్మవరం(పెదకూరపాడు): బీజేపీతో టీడీపీ పొత్తు ముస్లింలకు శాపంగా మారింది. ముస్లిం రిజర్వేషన్లు అమలు చేసేది లేదన్న కేంద్ర హోంమంత్రి అమిత్‌షా వ్యాఖ్యల నేపథ్యంలో ముస్లింలలో తీవ్ర ఆందోళన వ్యక్తమవుతోంది. ఈ నేపథ్యంలో బీజేపీతో అంటకాగుతోన్న టీడీపీ పరిస్థితి అడకత్తెరలో పోకచందంలా మారింది. ఇన్నాళ్లు టీడీపీలో పనిచేసిన పెదకూరపాడు మండలం తమ్మవరం సోషల్ మీడియా కార్యకర్త షేక్ గఫూర్ సోమవారం రాజీనామా చేశారు.ఎమ్మెల్యే నంబూరు శంకరరావు సమక్షంలో వైఎస్సార్సీపీలో చేరారు. అదేవిధంగా హుస్సేన్‌నగర్, బలుసుపాడు, కనెగళ్ల గ్రామాల నుంచి టీడీపీ,జనసేన కార్యకర్తలు ఎమ్మెల్యే నంబూరుశంకరరావు సమక్షంలో చేరారు.

పేదల జీవితాల్లో వెలుగులు జగన్‌తోనే సాధ్యం

మంత్రి అంబటి తనయ డాక్టర్ మనోజ్ఞ



పట్టణంలోని 9వ వార్డులో ఎన్నికల ప్రచారంలో మంత్రి తనయ డాక్టర్ అంబటి మనోజ్ఞ

సత్తెనపల్లి: నిరుపేదల జీవితాల్లో వెలుగులు నింపాలంటే వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డి మళ్ళీ ముఖ్యమంత్రిగా రావాలని మంత్రి అంబటి రాంబాబు తనయ డాక్టర్ అంబటి మనోజ్ఞ అన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా పట్టణంలోని తొమ్మిదో వార్డులో సోమవారం ఇంటింటికి పర్యటించారు. ప్రచారానికి వార్డు కౌన్సిలర్ చుక్క.శాంతిశ్రీసాగరిక అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా మంత్రి తనయ డాక్టర్ అంబటి మనోజ్ఞ మాట్లాడుతూ అన్ని నవరత్నాలు పథకాల ద్వారా జరిగిన మేలును గుర్తుంచుకొని ప్రతి ఒక్కరూ ఫ్యాన్ గుర్తుపై రెండు ఓట్లు వేయాలన్నారు. సత్తెనపల్లి ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీ చేస్తున్న తన తండ్రి అంబటి రాంబాబు, నరసరావుపేట ఎంపీ అభ్యర్థిడాక్టర్ పి.అనిల్ కుమార్ యాదవ్‌లను భారీ ఆధిక్యతతో గెలిపించాలంటూ ప్రజల్ని అభ్యర్థించారు. ఫ్యాన్ గుర్తుతో ఉన్న కరపత్రాలను పంపిణీ చేశారు. కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ మహిళా విభాగం జిల్లా అధ్యక్షురాలు డాక్టర్ గీతా హాసంతి, చుక్కా మోషే, మహిళలు, తదితరులు పాల్గొన్నారు.

ఆర్యవైశ్యులకు మంచి చేసిన ప్రభుత్వానికి అండగా ఉందాం

మార్కెట్ యార్డు వైస్ చైర్మన్ వంకాయల రమేష్



కార్యక్రమంలో మాట్లాడుతున్న యార్డు వైస్ చైర్మన్ వంకాయల రమేష్

మాచవరం: గత ఐదేళ్ల పాలనలో అన్ని వర్గాల ప్రజలకు సంక్షేమాన్ని అందించి, రాష్ట్రాభివృద్ధికి ఎంతో దోహదపడిన సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి నేతృత్వంలోని వైఎస్సార్ సీపీ ప్రభుత్వానికి అండగా ఉండాలని మార్కెట్ యార్డు వైస్ చైర్మన్ వంకాయల రమేష్ అన్నారు. స్థానిక ఆర్యవైశ్య కల్యాణ మండపంలో యువజన నాయకుడు కాకరపర్తి రామారావు అధ్యక్షతన మచవరం మండల ఆర్యవైశ్యుల ఆత్మీయ సమ్మేళనం సోమవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గురజాల ఎమ్మెల్యే కాసు మహేష్‌రెడ్డి నాయకత్వంలో నియోజకవర్గంలో ఆర్యవైశ్యుల అభివృద్ధికి అధిక ప్రాధాన్యమిచ్చినట్లు తెలిపారు. ఉన్నత పదువులు ఇచ్చారని గుర్తు చేశారు. రాజకీయంగా ఎదిగేందుకు సీఎం వైఎస్ జగన్ ఎంతో కృషి చేసినట్లు చెప్పారు. ఎమ్మెల్యేగా కాసు మహేష్‌రెడ్డిని, ఎంపీగా పి.అనిల్‌కుమార్‌యాదవ్‌ను గెలిపించుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పిడుగురాళ్ల పట్టణ కన్వీనర్ చింతా రామారావు, సీనియర్ నాయకులు జూలకంటి శ్రీనివాసరావు, చీదెళ్ల కృష్ణ, మద్దాళి నరసింహారావు, ఎంపీటీసీ గురవయ్య, గుండా వెంకటేశ్వర్లు, లఘువరపు రామారావు పాల్గొన్నారు.

చేసిన మంచి చెప్పి ఓటు అడిగే ధైర్యం మాకుంది..

వడ్డెర కార్పొరేషన్ చైర్‌పర్సన్ దేవళ్ల రేవతి



కరపత్రం అందజేస్తున్న దేవళ్ల రేవతి

పిడుగురాళ్ల: 'మా గత పాలన చూసి.. మీ ఇంట్లో మంచి జరిగితేనే ఓటు వేయండి.' అని ధైర్యంగా ప్రతి వైఎస్సార్ సీపీ నాయకుడు, కార్యకర్త ఇంటింటికి వెళ్లి అడిగేలా రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి పాలన చేశారని వడ్డెర కార్పొరేషన్ చైర్‌పర్సన్ దేవళ్ల రేవతి అన్నారు. పట్టణంలోని 11, 12వ వార్డుల్లో ఆమె ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ చంద్రబాబు నాయుడు, లోకేష్, పవన్ కల్యాణ్ 2014 నుంచి 2019 వరకు తమ పాలన నచ్చితే ఓటు వేయండి అని ప్రజలను అడిగే దమ్ముందా అని ప్రశ్నించారు. ప్రతి ఒక్కరూ సంక్షేమ పాలన, వలంటీర్, సచివాలయ వ్యవస్థ కావాలని నిర్ణయించుకుని, నర్సరావుపేట ఎంపీ అభ్యర్థి అనిల్‌కుమార్‌యాదవ్‌ను, గురజాల ఎమ్మెల్యే అభ్యర్థి కాసు మహేష్‌రెడ్డిని ఫ్యాను గుర్తుపై రెండు ఓట్లు వేసి గెలిపించాలని అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ యార్డు చైర్మన్ కొమెర వెంకటేశ్వర్లు, బీసీ సెల్ కన్వీనర్ శివయ్య, కౌన్సిలర్లు సుందరరావు, శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

రెండో రోజు ప్రశాంతంగా బ్యాలెట్ ఓటింగ్

నాదెండ్ల: గణపవరం శ్రీ కెల్లంపల్లి భద్రాచలం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో సోమవారం రెండోరోజు పోస్టల్ బ్యాలెట్ ఓటింగ్ ప్రశాంతంగా జరిగింది. చిలకలూరిపేట నియోజకవర్గ పరిధిలో 2816 మంది పోస్టల్ బ్యాలెట్ ఓటర్లుండగా, 450 మంది ఓటర్లు ఇతర జిల్లాల్లో వినియోగించుకోనున్నారు. వీటిలో 159 మంది హోం ఓటింగ్‌లో పాల్గొననున్నారు. మిగిలిన 2207 మంది ఓటర్లకు గాను తొలిరోజు 1219 మంది ఓటు హక్కు వినియోగించుకోగా, రెండోరోజు 691 మంది ఓటు హక్కు వినియోగించుకున్నారు. మూడో రోజు మంగళవారం డ్రైవర్లు, వీడియో గ్రాఫర్లు, క్లీనర్లు, అత్యవసర సర్వీసుల్లో ఉన్న వారితో పాటూ గత రెండు రోజులుగా ఓటు హక్కు వినియోగించుకోలేని వారు సైతం ఓటేయవచ్చని చిలకలూరిపేట రిటర్నింగ్ అధికారి నారదముని అన్నారు. ఇప్పటి వరకూ ఎన్నికల విధులకు ఎంపికకాబడి ఫారం-12 దరఖాస్తు చేసుకోని వారు స్వయంగా మంగళవారం దరఖాస్తు చేసుకుని ఓటు హక్కు వినియోగించుకోవాలని తెలిపారు. ఏఈ ఆర్వోలు డీవీబీ వరకుమార్, జ్వాలా నరసింహం, అఫ్రిపున్నిసా బేగం, సీహెచ్ గోవిందరావు పర్యవేక్షించారు. రూరల్ సీఐ శ్రీనివాసరెడ్డి, నాదెండ్ల ఎస్సై బలరామ్‌రెడ్డి సిబ్బందితో బందోబస్తు నిర్వహించారు.

పోలింగ్ కేంద్రాన్ని సందర్శించిన కావటి

చిలకలూరిపేట వైఎస్సార్ సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి కావటి శివనాగ మనోహర్ నాయుడు రెండు రోజులుగా జరుగుతున్న పోస్టల్ బ్యాలెట్ ఓటింగ్ ప్రక్రియను సోమవారం పరిశీలించారు. నాలుగు పోలింగ్‌బూత్‌లు పరిశీలించి ఓటింగ్ ఎలా జరుగుతుందో వివరాలను అధికారులకు అడిగి తెలుసుకున్నారు. అనంతరం నియోజకవర్గస్థాయి నాయకులతో మాట్లాడారు.